## క్లుప్తంగా

### ప్రశాంతంగా ముగిసిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష



బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన వెంకట్రావు తదితరులు

**సామర్లకోట:** స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 312 మందికి పరీక్షా కేంద్రంగా కేటాయించగా 288 మంది హాజరైనట్టు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తోటకూర సాయిరామకృష్ణ తెలిపారు. డిపార్టుమెంట్ చీఫ్ ఆఫీసర్‌గా టి. శ్యామ్‌సుందర్ వ్యవహరించారు. ఈ పరీక్షా కేంద్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకట్రావు సందర్శించారు. పట్టణంలో కేటాయించిన మరో పరీక్ష కేంద్రం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 264 మందికి గాను 249 మందికి హాజరైనట్టు ఆ కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ యు.మీనామాధురి తెలిపారు.

### గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**సామర్లకోట:** స్థానిక ఎంపీపీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే గ్రీవెన్స్‌లో ప్రజా సమస్యలపై దరఖాస్తులు స్వీకరించనున్నట్టు ఎంపీడీఓ కె.హిమ మహేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని 18 గ్రామాలకు చెందిన వారు తమ సమస్యలపై అర్జీలను అందజేయడం ద్వారా వారి సమస్యలను పరిష్కరించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సొంతింటి కల తీరేనా..

- టిడ్కో ఇళ్లు అందక లబ్ధిదారులు గగ్గోలు
- అప్పులు చేసి లబ్ధిదారుల వాటా చెల్లింపు
- ఎనిమిదేళ్లు పూర్తి అయినా అందని వైనం

**సామర్లకోట:** మున్సిపాలిటీ పరిధిలో అనేక మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందక అద్దె ఇళ్లలోనే అవస్థలు పడుతున్నారు. స్థానిక జగ్గమ్మగారిపేట, ఉప్పువారి సత్రం వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులను గుర్తించి 2017లో వారి వాటాగా సేకరించి మున్సిపాలిటీ పరిధిలో 1056 ఇళ్లు నిర్మించారు. రూ.500 కేటగిరిలో 300 చదరపు అడుగులు, రూ.50 వేల కేటగిరిలో 365 చదరపు అడుగులు, రూ.లక్ష కేటగిరిలో 430 చదరపు అడుగుల్లో ఇళ్ల నిర్మాణానికి నిర్ణయించారు. దీనిలో భాగంగా జగ్గమ్మగారి పేటలో 416 ఇళ్లు, ఉప్పువారి సత్రం వద్ద 640 ఇళ్లు పూర్తి చేశారు. దీనిలో భాగంగా జగ్గమ్మగారిపేటలో రూ.500 కేటగిరిలో 96, రూ.50 వేల కేటగిరిలో 32, రూ.లక్ష కేటగిరిలో 288 ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యాయి. అలాగే ఉప్పు వారి సత్రం వద్ద రూ.500 కేటగిరిలో 64, రూ.50 వేల కేటగిరిలో 256, రూ.లక్ష కేటగిరిలో 320 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. ఇళ్ల కేటాయింపులో భాగంగా బ్యాంకు రుణంగా రూ.మూడు లక్షలుగా చెల్లించాల్సి ఉంది. ఈ మేరకు మెప్మా అధికారులు లబ్ధిదారుల పేరున బ్యాంకుల నుంచి రుణాలు మంజూరై సుమారు మూడేళ్లు గడుస్తున్నా ఇళ్లు కేటాయించ లేదు. దాంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు.

**ఒక వైపు వడ్డీలు.. మరో వైపు అద్దెలు..**

టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల్లో అనేక మంది అద్దె ఇళ్లలో ఉంటున్నారు. మరికొందరు ఉమ్మడి కుటుంబాల్లోనే చాలీచాలక సరిపెట్టుకుంటున్నారు. టిడ్కో ఇల్లు వస్తే అద్దెల బాధ తగ్గుతుందని, ఇరుకు ఇళ్ల నుంచి మోక్షం లభిస్తుందని అప్పులు చేసి రూ.50 వేలు, రూ.లక్ష చెల్లించారు. గత ఎనిమిదేళ్లుగా వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు. అలాగే బ్యాంకు రుణాలు మంజూరైన లబ్ధిదారులకు బ్యాంకులు వాయిదాలు చెల్లించాలని డిమాండ్ నోటీసులు ఇస్తుండడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. బ్యాంకు రుణం పొందిన తరువాత లబ్ధిదారుల ఇళ్లను వారి పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాల్సి ఉంది. అయితే అది కూడా పూర్తిగా జరుగలేదు. జగ్గమ్మగారిపేటలో 320 మందికి 196 మందికి బ్యాంకు రుణాలు మంజూరు కాగా 124 మందికి రుణాలు మంజూరు కావలసి ఉంది. వీరిలో 170 మందికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయగా 150 మందికి రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉంది. జగ్గమ్మగారిపేటలో 576 మందిలో 316 మందికి బ్యాంకు రుణాలు మంజూరు కాగా 260 మందికి మంజూరు కావాల్సి ఉంది. అలాగే 325 మందికి ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కాగా 151 మందికి రిజిస్ట్రేషన్లు కావాల్సి ఉంది. అయితే రూ.500 కేటగిరిలో కేటాయించిన ఇళ్లకు మాత్రం రిజిస్ట్రేషన్లు, కేటాయింపులు పూర్తికావడంతో లబ్ధిదారులు ఆ ఇళ్లలో నివాసాలు ఉంటున్నారు.



జగ్గమ్మగారిపేటలోని టిడ్కో ఇళ్ల సముదాయం



సామర్లకోట ఉప్పువారి సత్రం వద్ద టిడ్కో ఇళ్లు

### 20 ఏళ్లుగా అద్దె ఇంటిలోనే..



20 ఏళ్లుగా అద్దె ఇంటిలో ఉంటున్న నాకు టిడ్కో ఇల్లు దక్కింది. సొంతిల్లు అమరుతోందన్న ఆశతో అప్పు చేసి రూ.50 వేలు చెల్లించాను. ఇప్పటి వరకు ఇళ్లు కేటాయించక పోవడంతో ఒక వైపు రుణానికి వడ్డీ, మరో వైపు అద్దె చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. దీనిపై అనేక పర్యాయాలు కలెక్టరు కార్యాలయంలో ఫిర్యాదు చేశాను. ఇళ్లు కేటాయించని పక్షంలో ఇంటి కోసం చెల్లించిన సొమ్ము వడ్డీతో రూ.లక్ష చెల్లించాల్సి వస్తోంది.

– **కొంకిపూడి విజయ**, టిడ్కో లబ్ధిదారు, బలుసులపేట, సామర్లకోట

### ప్రభుత్వం నిర్ణయం కోసం నిరీక్షణ



నూతన ప్రభుత్వం రావడంతో టిడ్కో ఇళ్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. నూతనంగా మెప్మా సీఎంఎంగా బాధ్యతలు స్వీకరించాను. టిడ్కో ఇళ్లను పరిశీలించి వాటి పరిస్థితిపై డీఈ నుంచి సమాచారం సేకరిస్తాం. లబ్ధిదారులందరికీ బ్యాంకు రుణాలు అందే ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

– **హుస్సేన్**, మెప్మా సీఎంఎం, సామర్లకోట

### నేడు, రేపు పాస్టర్స్ ఐక్య క్రిస్మస్ వేడుకలు

**పెద్దాపురం:** స్థానిక లూథరన్ క్రీడా మైదానంలో ఈ నెల 9, 10 తేదీల్లో పెద్దాపురం మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్టు అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నంగిన శామ్యూల్ సుదీప్, జీవీ రత్నం తెలిపారు. ఆదివారం వారు స్థానిక విలేకర్లకు ఓ ప్రకటన విడుదల చేస్తూ 9వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు, 10వ తేదీన సాయంత్రం ఆరు గంటలరకు రెండు రోజుల పాటు ఐక్య క్రిస్మస్ సువార్త సభ నిర్వహించనున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఐక్య క్రిస్మస్‌లో పాల్గొని దేవుని దీవెనలు పొందాలని వారు కోరారు.

### వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సమితి సభ్యులు

**సామర్లకోట:** మండల పరిధిలోని పీబీ దేవం గ్రామంలోని శ్రీశారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో ఏర్పడిన సమితి చలి కాలంలో వృద్ధులకు ఉపయోగపడే దుప్పట్లు అందజేసినట్టు సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ తెలిపారు. సేవా సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. సమితి సభ్యులు పాల్గొన్నారు.

## నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

**కొత్తపల్లి:** ఆల్ పర్పస్ బిల్డింగ్ నిర్మాణానికి తీసిన గోతులను పంచాయతీ కార్యదర్శి పూడ్చివేశారంటూ శ్రీరామ శెట్టి బలిజ సంఘం సభ్యులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కొమరగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి సీహెచ్ వేణుగోపాలరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. మండలంలోని కొమరగిరిలో సుమారు 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం కొంత భూమిని లేఅవుట్‌గా చేసి పట్టాలు ఇచ్చింది. దీనిలో సుమారు 12 సెంట్లు భూమిని సామాజిక స్థలంగా కేటాయించారు. ఆ స్థలంలో కొంతమంది రామాలయ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని, దీనిని అడ్డుకోవాలంటూ కొంతమంది ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 75లో ఆల్ పర్పస్ బిల్డింగ్ నిర్మాణానికి 0.12 సెంట్లు భూమిని కేటాయిస్తూ 2022 మార్చి 31వ తేదీన పంచాయతీ తీర్మానం చేసిందని స్థానికులు చెబుతున్నారు. కాగా ఈ భూమిలో ఏ నిధులతో, ఎవరు నిర్మాణం చేపడతారనే వివరాలు లేనందున ప్రైవేటు వ్యక్తులు ఇక్కడ నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు లేవన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిపారు.

## రైల్వే టైమ్ టేబుల్

### సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లే రైళ్లు

| రైలు నెంబరు | ఎక్కడ నుంచి ఎక్కడకు | సర్వీసు | రాక | పోక |
|---|---|---|---|---|
| 20805 | విశాఖపట్నం - న్యూఢిల్లీ | ప్రతిరోజు | 00-08 | 00-10 |
| 12703 | హౌరా - సికింద్రాబాద్ | ప్రతి రోజు | 00-44 | 00-45 |
| 11020 | భువనేశ్వర్-బెంగళూరు | ప్రతిరోజు | 00-54 | 00-55 |
| 17220 | విశాఖపట్నం-మచిలీపట్నం | ప్రతిరోజు | 01-04 | 01-05 |
| 12552 | కామాఖ్య - బెంగళూరు | శుక్ర | 01-08 | 01-10 |
| 22883 | పూరి - బెంగళూరు | శని | 01-23 | 01-25 |
| 22707 | విశాఖపట్నం-తిరుపతి | మంగళ, శుక్ర, ఆది | 01-23 | 01-25 |
| 18519 | విశాఖ-లోకమాన్యతిలక్ | ప్రతి రోజు | 01-43 | 01-45 |
| 22859 | పూరి - చెన్నై సెంట్రల్ | సోమ | 03-13 | 03-15 |
| 22825 | షాలిమార్-చెన్నై సెంట్రల్ | బుధ | 03-44 | 03-35 |
| 17258 | కాకినాడ-విజయవాడ | ప్రతి రోజు | 04-33 | 04-35 |
| 12755 | కాకినాడ-భావనగర్ | గురు | 05-53 | 05-55 |
| 17481 | బిలాస్‌పూర్-తిరుపతి | బుధ,ఆది | 05-49 | 05-50 |
| 17479 | పూరి - తిరుపతి | బుధ, ఆది | 05-49 | 05-50 |
| 22851 | సంత్రాగచ్చి-మంగుళూరు | శుక్ర | 06-13 | 06-15 |
| 18045 | షాలిమార్-హైదరాబాద్ | ప్రతి రోజు | 06-33 | 06-35 |
| 17206 | కాకినాడ-సాయినగర్‌షిర్డి | సోమ, బుధ, శని | 06-24 | 06-25 |
| 22701 | విశాఖపట్నం-విజయవాడ | గురు, ఆది | 07-48 | 07-50 |
| 12773 | షాలిమార్-సికింద్రాబాద్ | గురు | 08-03 | 08-05 |
| 12805 | విశాఖ-లింగంపల్లి | ప్రతి రోజు | 08-44 | 08-45 |
| 17221 | కాకినాడ-లోకమాన్యతిలక్ | బుధ, శని | 09-23 | 09-25 |
| 17240 | విశాఖ-గుంటూరు | ప్రతీ రోజు | 09-59 | 10-00 |
| 22807 | సంత్రగాచి-చెన్నై | బుధ, శని | 09-43 | 09-45 |
| 22841 | సంత్రాగచ్చి-తాంబరం | మంగళ | 09-44 | 09-45 |
| 18567 | విశాఖ-కొల్లాం | గురు | 09-44 | 09-45 |
| 12803 | విశాఖ-నిజాముద్దీన్ | సోమ,శుక్ర | 10-18 | 10-20 |
| 18503 | విశాఖ-సాయినగర్ | గురు | 10-38 | 10=40 |
| 12835 | హటియా-బెంగుళూరు | మంగళ,బుధ | 11-03 | 11-05 |
| 12376 | జసిదీహ్-తాంబరం | గురు | 11-04 | 11-05 |
| 18637 | హటియా-బెంగళూరు | ఆది | 11-04 | 11-05 |
| 22837 | హటియ-ఎర్నాకులం | మంగళ | 11-04 | 11-05 |
| 18111 | టాటానగర్-బెంగళూరు | శుక్ర | 11-04 | 11-05 |
| 13351 | ధన్‌బాద్-అలప్పుజ | ప్రతి రోజు | 11-29 | 11-30 |
| 12863 | హౌరా-బెంగుళూరు | ప్రతి రోజు | 14-44 | 14-45 |
| 17644 | కాకినాడ-పుదుచ్చేరి | ప్రతి రోజు | 14-53 | 14-55 |
| 18047 | షాలిమార్-వాస్కోడిగామా | మంగళ,బుధ,శుక్ర,ఆది | 14-59 | 15-00 |
| 12717 | విశాఖ-విజయవాడ | ప్రతి రోజు | 15-14 | 15-15 |
| 17250 | కాకినాడ-తిరుపతి | ప్రతి రోజు | 15-28 | 15-30 |
| 18463 | భువనేశ్వర్-బెంగుళూరు | ప్రతి రోజు | 15-43 | 15-45 |
| 17488 | విశాఖపట్నం-కడప | ప్రతి రోజు | 16-39 | 16-40 |
| 12845 | భువనేశ్వర్-బెంగళూరు | ఆది | 16-29 | 16-30 |
| 12660 | షాలిమార్-నాగర్‌కోయిల్ | గురు | 16-28 | 16-30 |
| 12839 | హౌరా-చెన్నై సెంట్రల్ | ప్రతి రోజు | 16-29 | 16-30 |
| 17210 | కాకినాడ-బెంగుళూరు | ప్రతి రోజు | 17-38 | 17-40 |
| 15906 | డిబ్రూఘర్-కన్యాకుమారి | సోమ | 17-54 | 17-55 |
| 17015 | భువనేశ్వర్-సికింద్రాబాద్ | ప్రతి రోజు | 19-03 | 19-05 |
| 12737 | కాకినాడ-లింగంపల్లి | ప్రతిరోజు | 19-33 | 19-35 |
| 12727 | విశాఖ-హైదరాబాద్ | ప్రతి రోజు | 19-53 | 19-55 |
| 20803 | విశాఖ- గాంధీధాం | గురు | 20-23 | 20-25 |
| 20819 | పూరీ- ఓఖా | ఆది | 20-23 | 20-25 |
| 12861 | విశాఖ-కాచిగూడ | ప్రతి రోజు | 20-59 | 21-00 |
| 22801 | విశాఖ- చెన్నై | శుక్ర | 21-18 | 21-20 |
| 12783 | విశాఖ-సికింద్రాబాద్ | ఆది | 21-18 | 21-20 |
| 22869 | విశాఖ-చెన్నై | సోమ | 21-18 | 21-20 |
| 12898 | భువనేశ్వర్-పుదుచ్చేరి | మంగళ | 21-18 | 21-20 |
| 22879 | భువనేశ్వర్-తిరుపతి | శని | 21-38 | 21-40 |
| 22871 | భువనేశ్వర్-తిరుపతి | ఆది | 21-38 | 21-40 |
| 17244 | రాయగడ-గుంటూరు | ప్రతి రోజు | 22-39 | 22-40 |
| 18189 | టాటానగర్-ఎర్నాకుళం | గురు,ఆది | 22-33 | 22-35 |
| 12739 | విశాఖ-సికింద్రాబాద్ | ప్రతి రోజు | 22-54 | 22-55 |

### సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

| | |
|---|---|
| **మున్సిపాలిటీ** | |
| మున్సిపల్ కమిషనర్ | 98499 05808 |
| మున్సిపల్ మేనేజర్ | 98499 07118 |
| మున్సిపల్ డీఈ | 96769 68282 |
| మున్సిపల్ ఏఈ | 98499 07122 |
| మున్సిపల్ ఆర్వో | 98499 07120 |
| మున్సిపల్ ఆర్ఐ | 90146 00920 |
| మున్సిపల్ టీపీఓ | 98499 07123 |
| శానిటరీ ఇన్‌స్పెక్టర్ | 77024 48282 |
| అకౌంట్స్ ఆఫీసర్ | 98499 02447 |
| **ప్రభుత్వాస్పత్రి** | |
| సూపరింటెండెంట్ | 80082 88125 |
| పశు సంవర్ధక శాఖ ఏడీ | 94418 60299 |
| తహసీల్దార్ | 98499 03876 |
| ఎంఈఓ-1 | 85558 71069 |

### రైసుమిల్లుల్లో ఆర్డీఓ తనిఖీలు



వెంకటేశ్వర రైసుమిల్లులో కొనుగోలు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీరమణి

**పెద్దాపురం:** రైతు సమస్యల దృష్ట్యా మిల్లర్లు ధాన్యం కొనుగోలు వాహనాలకు ప్రాధాన్యమిచ్చి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డీఓ కె.శ్రీరమణి ఆదేశించారు. స్థానిక ఏడీబీ రోడ్డులోని వెంకటేశ్వర రైస్ మిల్లులో ఆదివారం ఆమె ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తేమ శాతం బట్టి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏవో కారణాలతో ధాన్యం వాహనాలను ఎక్కువ రోజులు ఉంచడం, వెనక్కు పంపడం చేయవద్దని సూచించారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ కాంతారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

- అధికారులకు జేసీ రాహుల్ మీనా ఆదేశం
- ఉండూరులో రైస్ మిల్లు తనిఖీ

**సామర్లకోట:** ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరిగేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉండూరు గ్రామంలో దేవి రైసు మిల్లును ఆయన తనిఖీ చేశారు. రైతుల పొలాల నుంచి బయలు దేరిన ధాన్యం వాహనాలు 24 గంటల కంటే ఎక్కువగా మిల్లుల్లో ఉండి పోతున్నాయనే ఫిర్యాదుల మేరకు రైసు మిల్లులను ఆయన తనిఖీలు చేశారు. రైసు మిల్లులు ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రక్రియ, అన్‌లోడ్ విధానాన్ని మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. జీపీఎస్ ఆధారంగా ధాన్యం లోడ్ వాహనం ఎక్కడ ఉన్నదో గుర్తించడానికి అవకాశం ఉంటుందని, రైతులకు వేగంగా ధాన్యం సొమ్ము చెల్లించాలంటే వేగంగా అన్‌లోడింగ్ జరిగేలా చూడాలని ఆయన మిల్లర్లకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో వ్యవసాయశాఖ అధికారులు నిర్ణయించిన తేమ శాతాన్ని గమనించాలని సూచించారు. ఈ మేరకు ధాన్యం అమ్మకంలో ఇబ్బందులను రైతులను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో ధాన్యం కోతల పరిస్థితిని మండల వ్యవసాయాధికారిని జేసీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఎం.దేవ్‌లా నాయక్, తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, మండల వ్యవసాయాధికారి ఐ సత్య, వ్యవసాయ సహాయకు రాలు తేజస్విని, రైతులు పాల్గొన్నారు.



సామర్లకోట మండలం ఉండూరులోని రైసు మిల్లును తనిఖీ చేసిన జేసీ రాహుల్ మీనా తదితరులు

## గొంచాలలో రామాలయ నిర్మాణం పూర్తి



గొంచాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న భద్రాద్రి సీతారామాలయం

**సామర్లకోట:** మండల పరిధిలో గొంచాల గ్రామంలో దాతల సహకారంతో భద్రాద్రి సీతా రామాలయం నిర్మాణం పూర్తయినట్టు భద్రాచలం పాదయాత్ర వ్యవస్థాపకుడు వాసుదేవ సుబ్బారావు తెలిపారు. గత 13 ఏళ్లుగా గొంచాల గ్రామం నుంచి కాలినడకన భక్తులతో కలిసి భద్రాచలం వెళ్లడం జరుగుతోంది. గత మూడేళ్లుగా సీతారాముల రథంతో పాదయాత్ర జరుతోంది. ఈ మేరకు భద్రాచలం నమూనాలో రామాలయం నిర్మాణం చేయాలని నిర్ణయించి ఆయనతో కాలి నడకన వచ్చే భక్తులతో చర్చించి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఆలయానికి స్థలాన్ని కేటాయిస్తూ పంచాయతీ తీర్మానం చేయడం, ఆలయ నిర్మాణం చకచకా సాగిపోయాయి. విగ్రహాలు ఏర్పాటు చేయవలసి ఉన్నదని వాసుదేవ సుబ్బారావు ఆదివారం తెలిపారు. ఇప్పటికే టేకు కర్రతో రథం తయారు చేయడం, దానికి షెడ్ ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పిఠాపురంలో 28 ఏళ్ల తరువాత కలసిన విద్యార్థులు

**పిఠాపురం:** వారంతా చిన్నతనంలో పదేళ్ల పాటు కలిసి చదువుకున్నారు. పదో తరగతి పూర్తవ్వగానే ఎవరికి వారు తమ కెరీర్‌కు తగినట్లుగా పెద్ద చదువులకు వెళ్లిపోయారు. సుమారు 28 ఏళ్ల తరవాత మళ్లీ కలుసుకున్నారు. పిఠాపురం ఏకేపీఎం పాఠశాలకు చెందిన 1996–97 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ అపూర్వ కలయికకు పిఠాపురంలో ఇలింద్రాడ ఆరిగేల వీరబాబు తోట వేదికైంది. చిన్న వయసులో విడిపోయిన వారు పెద్దవారుగా కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధుల్లేవు. ఉన్నత హోదాల్లో ఉన్న వారంతా స్నేహితులు కావడంతో ఆరేయ్ బాగున్నావా..ఏమి చేస్తున్నావ్ అంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని తమ చిన్న నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ఉలవల భూషణం, తోట సుమన్, ర్యాలీ సుబ్బారావు, కొతేం రాజేశ్వరరావు, కరణం సూరిబాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

### క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**కోటనందూరు:** కాకినాడలో జరిగిన రిలయన్స్ ధీరుబాయ్ అంబానీ క్విజ్‌పోటీల్లో స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కోటనందూరు హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు అవినాష్, పూర్ణిమ ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తృతీయస్థానం సాధించారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ చేతుల మీదుగా సైకిల్, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. విజేతలను పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్, అధ్యాపకబృందం అభినందించారు.

### కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| **కొత్తపల్లి:** | |
| అమీనాబాద్-1 | 7386077149 |
| అమీనాబాద్-2 | 7780567256 |
| గోర్స | 9849656965 |
| ఇసుకపల్లి | 9849731604 |
| కొమరగిరి-1 | 9704528158 |
| కొమరగిరి-2 | 9502081478 |
| కొండెవరం-1,2 | 9292353211 |
| అమరవల్లి | 9603221139 |
| కొత్తపల్లి | 99517307454 |
| కుతుకుడుమిల్లి | 7382541185 |
| మూలపేట | 8520884631 |
| నాగులపల్లి-1,2 | 9573988008 |
| పొన్నాడ-1 | 9182201374 |
| పొన్నాడ-2 | 8179709758 |
| రమణక్కపేట | 9603219368 |
| శ్రీరాంపురం | 9603219368 |
| ఉప్పాడ-1 | 9959218940 |
| ఉప్పాడ-2, 3 | 7901016867 |
| ఉప్పాడ-4 | 9866866439 |
| వాకతిప్ప | 9533535365 |

## వైభవంగా శ్రీపుష్పయాగం



అన్నవరంలో స్వామి, అమ్మవార్లకు శ్రీపుష్పయాగం నిర్వహిస్తున్న పండితులు



శ్రీపుష్పయాగాన్ని తిలకిస్తున్న భక్తులు

**అన్నవరం:** స్థానిక దేవస్థానం హైస్కూల్ వద్ద వేంచేసిన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న షష్ఠి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామి, అమ్మవార్లకు శ్రీపుష్పయాగం నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి సర్వాంగసుందరంగా అలంకరించిన ఉయ్యాల మీద శ్రీపుష్పయాగం నిర్వహించారు. తొమ్మిది రకాల పిండివంటలను స్వామి, అమ్మవార్లకు నివేదించారు. పండితుల దంపతులకు తాంబూలాలను అందజేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. పండితులు ఇంద్రగంటి నర్సింహమూర్తి, వేంకటేశ్వర్లు, దేవులపల్లి ప్రసాద్, సుదీర్, శర్మ, పవన్, స్పెషల్‌గ్రేడ్ వ్రతపురోహితుడు చామర్తి కన్నబాబు, పురోహితులు పాలంకి పట్టాభి, చల్లపిల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.